# మానవ వికాస వేదిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యక్రమాల నివేదిక

Oct. 2015 - Oct 2017

2015 అక్టోబర్ 24,25 తేదిలలో మానవ వికాస వేదిక ఆంధ్రప్రదేశ్ ప్రథమ రాష్ట్ర మహాసభలు విజయవాడలో జరిగాయి. మొదటి రోజు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉప సభాపతి శ్రీ॥ మండలి బుద్ధప్రసాద్ గారు మరియు రెండవ రోజు లోక్‌సత్తా వ్యవస్థాపకులు డా॥ జయప్రకాష్ నారాయణ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మానవ వికాస వేదిక ఆశయాలను వాటి సాధనకు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.

మొదటి మహాసభల నుండి రెండవ మహాసభల వరకు రెండు సంవత్సరాలలో మానవ వికాస వేదిక వివిధ కార్యక్రమాలను చేస్తూ సమాజం లో మంచి గుర్తింపు పొందే దిశలో పయనిస్తుంది.

కార్యక్రమాల వివరాలు!

2016 జనవరి 10 వ తేదిన గుంటూరు జిల్లా గురజాల మండలం గోగులపాడు గ్రామంలో బాణామతి వార్త జరిగింది. మా.వి.వే సభ్యులు డి. హనుమంత రావు, జ.వి.వే మరియు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం నాయకులు కొట్ల వీరయ్య గారు కలసి ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి పోలీస్ వారి సహాయంలో అక్కడ మరియు చుట్టు ప్రక్క గ్రామాలలో మ్యాజిక్ ద్వారా, రసాయనాలలో ప్రయోగాల ద్వారా ప్రజలలో భ్రమలను పోగొట్టి, బాణామతి వార్తలను అరికట్టాలని విజ్ఞప్తి చేసారు.

2016 జనవరి 31 వ తేదిన విశాఖపట్నం, ఉక్కునగరం లో అధ్యయన తరగతులను నిర్వహించాం. మా.వి.వే కోశాధికారి బి. సాంబశివ రావు గారు మాట్లాడుతూ మానవవాదం మానవతావాదాలకి తేడాలను వివరించారు. ప్రముఖ సైకాలజిస్ట్ బి. ఉమామహేశ్వర రావు గారు 'నమ్మకం - మన జీవితంపై దాని ప్రభావం" గురించి బోధించారు. ఈ అధ్యయన తరగతుల లో సుమారు 30 మంది పాల్గొన్నారు

2016 ఫిబ్రవరి 1 వ తేదిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస లో మరియు శ్రీకాకుళం లో గల ప్రభుత్వ కళాశాలలో మా.వి.వే పరిచయం, ఆశయాలను వివరిస్తూ మూఢ నమ్మకాల వల్ల నష్టాలను విద్యార్థులకు తెలియజేస్తూ మ్యాజిక్ ఉమామహేశ్వర రావు గారి మ్యాజిక్ ద్వారా మహిమల బండారాన్ని గుట్టురట్టు చేస్తూ విద్యార్థులలో చైతన్య వంతుల్ని చేసారు.

2016 ఫిబ్రవరి 2 వ తేదిన విజయనగరం లో మా.వి.వే సభ్యులు వేణుగోపాల రావు గారి పుత్రిక జన్మదిన వేడుకను డా॥ యస్. యన్ మూర్తి గారు వినూత్నంగా నిర్వహించి మాజిక్ ఉమామహేశ్వర రావు గారి మాజిక్ లో విచ్చేసిన అతిథులను ఆనందపరచి, మూఢనమ్మకాలను, మతాచారాలను వీడితేనే సమాజాభివృద్ధి చెందు